# మాచర్లలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

## - టీడీపీ అధ్యక్షుడు కొమెర దుర్గారావు కు మహిళా నాయకుల రాఖీలు"

**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా ,మాచర్ల, ఆగష్టు 10**



రాఖీ పౌర్ణమి సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో సోదర–సోదరీమణుల అనుబంధాన్ని ప్రతిబింబించే రక్షాబంధన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంలో మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు గారికి, పట్టణ టీడీపీ మహిళా నాయకులు సాంప్రదాయంగా రాఖీలు కట్టి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని, సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండాలని ఆకాంక్షించారు.

రాఖీ కట్టిన అనంతరం మహిళా నాయకులు మాట్లాడుతూ, కొమెర దుర్గారావు ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అందరికీ అండగా నిలుస్తారని, అలాంటి నాయకునికి రాఖీ కట్టడం తమకు గౌరవంగా భావిస్తున్నామన్నారు.

**ఈ సందర్భంగా కొమెర దుర్గారావు మాట్లాడుతూ,**

రక్షాబంధన్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాకుండా, సోదర–సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధానికి, ఆప్యాయతకు ప్రతీక అని, సమాజంలో స్నేహభావం, పరస్పర గౌరవం, రక్షణ భావన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ విలువలు కాపాడుకోవడమే కాకుండా, సమాజంలో బలమైన బంధాలను నిర్మించడానికి ఈ పండుగ దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని రాఖీ పౌర్ణమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కొమెర దుర్గారావు, దేశ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్న-చెల్లెళ్ల బంధం స్ఫూర్తిదాయకం - మాచర్లలో రాఖీ పౌర్ణమి ఉత్సవాలు"



**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా , మాచర్ల, ఆగస్టు 10**

పల్నాడు జిల్లా మాచర్లలో రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) వేడుకలు ఆత్మీయంగా, ఆనందోత్సాహంగా జరిగాయి. అన్న–చెల్లెళ్ల బంధం, స్నేహం,అనురాగాన్ని ప్రతిబింబించే ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని, మాచర్ల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు యెనుముల కేశవరెడ్డి గారికి మాచర్ల పట్టణ టిడిపి మహిళా నాయకులు రాఖీలు కట్టి, ఆయన్ను ఆశీర్వదించమని కోరారు.

**ఈ సందర్భంగా యెనుముల కేశవరెడ్డి మాట్లాడుతూ**

రక్షాబంధన్ పండుగ అన్న–చెల్లెళ్ల మానసిక బంధాన్ని మరింత గాఢం చేస్తుందని, ఇది సాంప్రదాయం, సంస్కృతి, సోదర భావానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో మహిళల భద్రత, గౌరవం కోసం అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

తమను రాఖీ కట్టి సన్మానించిన మహిళా నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఇంటిలో ఆనందం, ఐకమత్యం, పరస్పర స్నేహం నిండిపోవాలని, అందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136